

# ధృతరాష్ట్ర కౌగిలి

**- ఎం.తేజవతి**

**ఉగాది పోటీలో మూడవ బహుమతి పొందిన కథ**

నగరానికి నడిబొడ్డున ఒక మల్టీ నేషనల్ బ్యాంక్‌లో ఫైనాన్షియల్ ఎనలిస్ట్‌గా పనిచేస్తున్న సుహాసిని ఏసి కేబిన్‌లో అన్యమనస్కంగా పనిచేస్తోంది. ఎంతగా ప్రయత్నిస్తున్నా పనిమీద మనసు లగ్నం కావడంలేదు. ఇంచుమించు ఒక సంవత్సర కాలంగా ఇలానే ఉంటోంది. ఈమధ్యకాలంలో మరింత ఎక్కువైంది. ఏదో తెలియని శూన్యంలో మనసంతా నిండగా, పూడ్చలేని అసంతృప్తి ఏదో వెంటాడుతుండగా రోజులు భారంగా గడుస్తున్నాయి సుహాసినికి. ఇంక పని చెయ్యాలనిపించక కేంటీన్‌కి బయల్దేరింది. కేంటీన్‌కి వెళ్తూ జీవితాన్ని బ్యాలెన్స్‌షీట్‌గా మార్చి అందులో ఎస్సెట్స్ ఏమిటి, లయబిలిటీస్ ఏమిటి అని ఆలోచించసాగింది. భవిష్యత్ అంతా.మోయలేని లయబిలిటీస్ ఉన్నట్లుగా తోచింది సుహాసినికి.

సుహాసినికి పెళ్లై పుష్కరకాలం పూర్తయ్యింది. భర్త ప్రకాష్ కూడా చార్టెర్డ్ ఎకౌంటెంటే, ఓ క్రెడిట్ కార్డు కంపెనీలో ఫైనాన్షియల్ ఎడ్వయిజర్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరు పిల్లలు. ఇద్దరూ అబ్బాయిలే. పెద్దవాడు ప్రణీత్ ఆరో తరగతి, చిన్నాడు దిలీప్ నాలుగో తరగతి చదువుతున్నారు. సుహాసిని, ప్రకాష్‌లు ఎప్పుడూ ఎవరో తరుముతున్నట్లుగా, రోజుకి పన్నెండు గంటలు మాత్రమే ఉన్నట్లుగా ఉరుకుల పరుగుల జీవితానికి అలవాటుపడిపోయారు. ఉద్యోగాల్లో చేరిన తరువాత ప్రకాష్‌కి ఐదు ప్రమోషన్‌లు, సుహాసినికి మూడు ప్రమోషన్‌లు వచ్చాయి. ఇద్దరికీ ఆఫీసుల్లో కష్టపడి పనిచేస్తారన్న పేరు ఉంది.

సుహాసినికి తనలో ఉన్న దిగులుకి, శూన్యానికి, అసంతృప్తికి కారణాలేమిటో అంతుపట్టడం లేదు. ఫైనాన్షియల్‌గా ఎటువంటి సమస్యలు లేవు. ఇద్దరి నెల జీతాలు కలిపితే చేతి కందేది రెండు లక్షల పైనే. సిటీలో మంచి ఏరియాలో ఇండిపెండెంట్ ఇల్లు ఉంది. పరిచయాలన్నీ సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వారితోనే. అయితే ఇవేవీ తనలోకి దిగులు భావన రాకుండా ఆపలేకపోతున్నాయి. ప్రకాష్‌కి రెండుమూడుసార్లు చెప్పింది. ఋతుస్రావం సమయంలో డిప్రెస్‌డ్‌గా అలానే ఉంటుంది అనేసాడు తేలిగ్గా. ప్రకాష్‌కి చెప్పుకోవడంలో అర్థంలేదనిపిస్తుంది, ఎందుకంటే ప్రకాష్‌కి పనిమీద ప్రమోషన్ మీద ఉన్న శ్రద్ధ, తద్వారా వచ్చే ఫైనాన్షియల్ బెనిఫిట్స్ మీదా ఉండే ఆసక్తి ఇంక దేనిమీదా ఉండవు.

సుహాసిని కేంటీన్‌లో కాఫీ తాగుతూ గతంలోకి వెళ్లింది. చిన్నప్పటి రోజులు ఎంత హాయిగా గడిచాయో మననం చేసుకుంది. పుట్టి పెరిగింది కుగ్రామంలోనే అయినా చదువుకోసం దగ్గరలో ఉన్న పట్టణానికి సైకిళ్ల మీద స్నేహితురాళ్లతో కలిసి వెళ్లేది. చదివింది ప్రభుత్వ మహిళా కళాశాలలో అయినా డిగ్రీలో స్వయంకృషితో ఎనభై శాతం పైగానే మార్కులు సాధించింది. ఎకౌంటెన్సీలో తనకున్న ప్రజ్ఞని గమనించి, నాన్న తనకు తలకుమించిందైనా చార్టెర్డ్ ఎకౌంటెన్సీ కోర్సు చెయ్యడానికి మద్రాసు పంపించాడు. మూడేళ్లలోనే చార్టెర్డ్ ఎకౌంటెన్సీని పూర్తిచేసింది. ప్రకాష్‌కి ఇదే కోర్సు పూర్తిచెయ్యడానికి ఆరేళ్లు తంటాలు పడాల్సి వచ్చింది.

ఒక్క చదువులోనే కాదు ఆటపాటల్లో, అల్లరి చెయ్యడంలో కూడా ముందువరసలో ఉండేది. మామిడికాయలు, చింతకాయలు దొంగతనంగా కొట్టుకు తినడం, చెరువుల్లో ఇంట్లోవాళ్లకి తెలియకుండా ఈత కొట్టడం, పాటల పోటీల్లోనే కాదు ఆటల పోటీల్లో కూడా అబ్బాయిలతో పోటీపడి గెలవడం, తొక్కుడు బిళ్లలాంటి ఆటలే కాదు క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ లాంటి ఆధునికమైన ఆటలు కూడా ఆడటం, పొలం పనిని దగ్గరుండి అజమాయిషి చేసే నాన్నకి కేరేజ్ తీసుకెళ్లడం, అమ్మకి వంట పనిలోనే కాదు ధాన్యాలు, పప్పులు దంచడంలో సహాయం చెయ్యడం, పండగలు పబ్బాలలో స్నేహితురాళ్లతో కలిసి సినిమాకెళ్లడం, జాతరలలో అమ్మవారు పూనినట్లు నటించడం... ఇలా ఏ పని చేసినా సంతోషంగా ఉండేది. చేసే ప్రతి పనిని మనసుపెట్టి చెయ్యడంతో ఎటువంటి అలసట ఉండేది కాదు. ఏ పనిచేసినా శక్తియుక్తులు ద్విగుణీకృతమయ్యేవి. అమ్మానాన్నలకి ఒక్కర్తే సంతానమయినా వాళ్లెప్పుడూ కొడుకు పుట్టలేదని బాధపడలేదు. అమ్మానాన్న ఇచ్చిన స్వేచ్ఛని ఏరోజూ దుర్వినియోగం

నలభైలకి చేరువవుతున్నప్పుడు అందరికీ వచ్చే భావనేనా లేక తనకి మాత్రమే వస్తున్న భావనా అన్న అనుమానం కూడా ఉండేది. ఇంచుమించు తన వయసే ఉండే ఇరుగుపొరుగు ఆడవాళ్లు ఎప్పుడూ నవ్వుతూ, చీకూ చింత లేకుండా పనిచేసుకుపోవడం చూసిన తరువాత ఈ దిగులు భావన నిజమేనని, తనకి మాత్రమే ఎక్స్‌క్లూజివ్‌గా ఉందని అనిపించింది.

చెయ్యలేదు. ఇప్పుడు తన కాళ్లమీద నిలబడి సంపాది స్తున్నా స్వేచ్ఛలేదు. చిన్న చిన్న సంతోషాలు తీర్చుకోవడానికి సమయం ఉండటం లేదు. సమయం ఉన్నా ప్రకాష్‌లాంటి జడ పదార్థం ముందు ఉంటే మనసుకి ఎటువంటి స్పందనా రాదు.

కేంటీన్‌లో కాఫీ త్రాగడం పూర్తయిపోయినా ఆలోచనలు మాత్రం ఆగలేదు. చదువు పూర్తవ్వడం, ఆ వెంటనే ఉద్యోగం రావడం, ఉద్యోగం వచ్చిన ఆరో నెలకే పెళ్ళయిపోవడం జరిగింది. ప్రకాష్ సుహాసిని లది చదువు ఒకటయినా, అభిరుచులు అస్సలు కలవలేదు. డాక్టర్ డాక్టర్‌ని పెళ్ళి చేసుకోవాలన్నట్టు, చార్టెడ్ ఎకౌంటెంట్ చార్టెర్డ్ ఎకౌంటెంట్‌ని పెళ్ళిచేసుకోవాలన్న తీరుగా సుహాసిని పెళ్ళి జరిగిపోయింది. పిల్లలు పుట్టిన కొన్నాళ్లవరకు ఏ సమస్య ఉన్నట్లుగా అనిపించలేదు. పిల్లలు వాళ్ల పనులు వాళ్లు చేసుకోవడం మొదలుపెట్టి స్కూళ్లకి వెళ్లడం మొదలెట్టిన తరువాత తన కంటూ కాస్త సమయం చిక్కేది. ఆ ఖాళీ సమయంలోనే తనలోకి చూసుకుంటే అంతా శూన్యంలా తోచేది. ఏదో తెలియని దిగులు, ఒంటరిని అన్న ఫీలింగ్. నలభైలకి చేరువవుతున్నప్పుడు అందరికీ వచ్చే భావనేనా లేక తనకి మాత్రమే వస్తున్న భావనా అన్న అనుమానం కూడా ఉండేది. ఇంచుమించు తన వయసే ఉండే ఇరుగుపొరుగు ఆడవాళ్లు ఎప్పుడూ నవ్వుతూ, చీకూ చింత లేకుండా పనిచేసుకుపోవడం చూసిన తరువాత ఈ దిగులు భావన నిజమేనని, తనకి మాత్రమే ఎక్స్‌క్లూజివ్‌గా ఉందని అనిపించింది.

ఈమధ్యకాలంలో ఆరోగ్యం కూడా సరిగా ఉండటం లేదు. ఆకలి తగ్గిపోయింది. డాక్టర్ని అడిగితే రోజూ వ్యాయామం చెయ్యమంది. రేపటి నుండి వెళ్లాలనుకుంటూ ఇప్పటికి నెల రోజులు అయిపోయాయి. ప్రకాష్‌కి ఇటువంటి వాటిలో ఆసక్తి ఉండదు. తనే ఎలాగైనా పూనుకోవాలి, పట్టుదలగా మనసులో అనుకుంది సుహాసిని.

❁ ❁ ❁

ఉదయాన్నే పార్క్‌కి వచ్చి నడుస్తుంటే ఎంతో హాయిగా అనిపించింది సుహాసినికి. ఇన్నాళ్లూ ఎంతో మిస్ అయ్యానన్న భావన కలిగింది. పిల్లల్నీ కూడా తనతో తీసుకురావాలని గట్టి నిర్ణయం తీసుకుంది. మరుసటిరోజు నుండి దిలీప్‌ని, ప్రణీత్‌ని కూడా తనతో పాటు పార్క్‌కి తీసుకురాసాగింది. పిల్లలు కూడా పార్క్‌లో నడకని ఎంజాయ్ చేస్తున్నారు. పార్క్‌కి వస్తున్న ఇతర పిల్లలతో వాళ్లకి స్నేహాలు కూడా ఏర్పడ్డాయి. పిల్లలతోపాటు వాళ్లకో తాతయ్యగారు కూడా స్నేహితుడయ్యారు. ఆయన పేరు సత్యంగారు. దిలీప్, ప్రణీత్‌ల మధ్య వచ్చే చిన్న చిన్న గొడవల్ని ఆయనే పరిష్కరిస్తారు. వాళ్లకి కథలు, వింతలు, విశేషాలు చెబుతూ వారికి మరింత సన్నిహితమయ్యారు సత్యంగారు. సత్యంగారి పిల్లలు విదేశాల్లో స్థిరపడ్డారు. ఆయన, ఆయన భార్య ఇక్కడ హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆయన భార్యకి కీళ్లవాతం ఉండటంవలన ఆయనొక్కడే పార్క్‌కి వస్తారు.

ఒకరోజు పార్కులో దిలీప్ ప్రణీత్‌ల మధ్య చిన్నగా మొదలయిన గొడవ పెద్దదైపోయింది. ఇద్దరినీ సుహాసిని సముదాయించలేకపోతుండటం చూసిన సత్యంగారు పిల్లలిద్దర్నీ దగ్గరకి తీసుకుని రాజీ చేసారు. రాజీ చెయ్యడమే కాదు జీవితం గురించి వారికి అర్థమయ్యేలా చెప్పడానికి ప్రయత్నించారు.

పార్క్‌లో ఉన్న చెట్లను చూపిస్తూ "అవి ఎప్పుడైనా దెబ్బలాడుకున్నాయా?" అని అడిగారు.

దిలీప్ ప్రణీత్‌లు నోళ్లు వెళ్లబెట్టారు.

చెట్లపైనున్న పక్షుల్ని చూపించి "అవి ఎప్పుడైనా మీలా కొట్లాడుకున్నాయా?" అని అడిగారు పిల్లల కళ్ళలోకి సూటిగా చూస్తూ.

ఈ ప్రశ్నకీ సమాధానం రాలేదు దిలీప్ ప్రణీత్‌ల దగ్గర నుండి.

"మనిషి మెదడుకి ఉన్న ప్రత్యేకత ఆలోచించడం. సృష్టిలో ఏ జీవికి లేని ప్రత్యేకత మనకి ఉంది. ఉన్నతంగా ఆలోచించండి. చిన్న చిన్న విషయాలకు ప్రాధాన్యం ఇవ్వకండి.

## పరిచయం

***పుట్టింది 1974లో. సివిల్ ఇంజనీరింగ్‌లో పట్టా పొంది, పదమూడేళ్లుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నాను. నిత్యం సాహిత్యం చదవడం నాకు అలవాటు. విపుల మాస పత్రికలో 'సుగుణా శ్రీనివాస్' అనే కలం పేరుతో రెండు కథలు ప్రచురితమయ్యాయి. ఆంధ్రభూమి ఉగాది కథల పోటీలో మూడవ బహుమతి రావడం జీవితంలో ఇప్పటివరకు నేను సాధించిన విజయాలలో అత్యుత్తమమైంది.***

**- ఎం.తేజవతి,**
**వైఫాఫ్ శ్రీనివాసరావు,**
**ఎస్‌బిఐ, తెర్లాం- 535126.**

ఊపిరి తిత్తుల నిండా గాలి పీల్చి వదలండి, మీకు ఎంత సంతోషంగా ఉంటుందో. గాలి పీల్చుతున్నప్పుడు, వదులుతున్నప్పుడు లయబద్ధంగా కొట్టుకునే గుండె సంగీతాన్ని వినండి. ఆకాశాన్ని చూస్తూ నడవండి, మనసు రెక్కలు కట్టుకుని ఎలా ఎగరాలని తపించిపోతుందో తెలుస్తుంది అప్పుడు. మంచి సంగీతం వినండి. మంచి పుస్తకాలు చదవండి. మీకు నచ్చిన ఆటలు ఆడండి. చిన్ని చిన్ని మొక్కలు నాటి అవి ఎలా పెరుగుతాయో ఆసక్తిగా గమనించండి. సూర్యోదయాన్ని ఆస్వాదించండి. సూర్యాస్తమయం తరువాత చీకటి తన ప్రాబల్యాన్ని ఎలా పెంచుకుంటుందో చూడండి. వర్షాన్ని చూడండి. వర్షంలో చిందులేసి ఆనందించండి. చలి వేసినప్పుడు జేబులో చేతులు పెట్టుకుని నడుస్తుంటే కలిగే నులివెచ్చని దనాన్ని ఆస్వాదించండి. జీవితంలో ప్రతి నిముషమూ అమూల్యమైనది, ఒక్క క్షణం పోయినా మళ్లీ వెనక్కి తీసుకురాలేం. మీరు ఈ చిన్న వయసు నుండి కృషి చేస్తే మీరు అనుకున్న రంగంలో ఎవరెస్ట్ శిఖరాలను సునాయాసంగా అధిరోహించగలరు." అని పిల్లలిద్దరి వైపు ఆసక్తిగా చూసారు సత్యంగారు.

జ్ఞానోదయమైన జూనియర్ గౌతమబుద్ధుల్లా కనిపించారు దిలీప్ ప్రణీత్‌లు సుహాసినికి.

సత్యంగారి మాటలు దిలీప్ ప్రణీత్‌ల మీదే కాదు సుహాసినిలో కూడా ఎంతో మార్పుని తెచ్చాయి.

"సత్యంగారు ఎంత చక్కగా చెప్పారు- ఊపిరి పీల్చడంలో కూడా ఎంతో సంతోషం ఉందని" అని అనుకోకుండా ఉండలేక పోయింది సుహాసిని.

నిజమే తను ఊపిరిని నిదానంగా, విశ్రాంతిగా తీసుకుని ఎన్నేళ్లో అయినట్లు ఉంది. కదులుతున్న ట్రెడ్ మిల్లుమీద ఉన్నదానిలా నిత్యం పరుగే. పరుగాపితే క్రింద పడిపోతామేమోనని అనుమానం. తనని తాను లోతుగా పరిశీలించుకుని ఎన్నాళ్లైందో? తనకేం కావాలో ప్రశ్నించుకుని ఎన్నేళ్లైందో?

తను చేసే ఉరుకుల పరుగుల ప్రయాణానికి విరామం ఇవ్వాలన్నా ఇవ్వలేని నిస్సహాయతకు నెట్టిన పరిస్థితులు ఏమిటో కూడా ఆలోచించుకోలేనంతగా సాగిపోతోంది జీవితం. జీవితంలో చిన్న చిన్న సంతోషాలను కూడా పొందలేనంతగా సాగిపోతున్న జీవితాన్ని చిన్నపాటి పరిశీలన కూడా చేసుకోలేని అసమర్థతలో, నిర్వేదంలో ఉందా తన ప్రయాణం అనిపిస్తోంది. జీవితానికి సార్థకత ఏమిటి? ఎక్కడికీ ప్రయాణం? ఎందులకీ ప్రయాణం? అని ప్రశ్నించుకుంటే ఇప్పటికిప్పుడు సమాధానాలు చెప్పుకోలేదేమో! జీవించడానికి ఖచ్చితంగా డబ్బు అవసరమే. కానీ డబ్బు సంపాదించడానికే జీవితం ఉందన్న ప్రకాష్ లాంటి వ్యక్తితో కాపురం చెయ్యడం వలన తనలో ఈ శూన్యం, దిగులు అనే భావనలు వచ్చాయా అంటే, అవుననే సమాధానం చెబుతుంది సుహాసిని అంతరాత్మ. డబ్బు, కెరీర్ తప్ప మరే ధ్యాసలేని ప్రకాష్‌తో కాపురం, తను చెయ్యని తప్పుకి శిక్షలా తోచింది సుహాసినికి. తను సంపాదించే జీతాన్ని కూడా ప్రకాష్ అజమాయిషీ చేస్తున్నాడన్నది సుహాసిని అభియోగం కాదు, అందుకు ప్రతిఫలంగా కాసింత ప్రేమ ఆప్యాయతలనైనా ఇవ్వలేకపోతున్నాడనే. ప్రకాష్ ఒక డబ్బు సంపాదించే యంత్రంలా మారిపోయి తోటి మనుషులను కూడా డబ్బు సంపాదించే యంత్రాలుగా, డబ్బు సంపాదించడంలో మోటివేట్ చేసే యంత్రాలుగా పరిగణించడం వలన సమస్య మరింత జఠిలం అవుతుందనిపిస్తోంది సుహాసినికి. దీనంతటి పర్యవసానం తన జీవితం ప్రేమ రాహిత్యంలో కొట్టుకుపోవడం.

❁ ❁ ❁

సుహాసిని ఆఫీసుకి వెళ్లిందన్న మాటేగాని సత్యంగారి మాటలే పదే పదే గుర్తొస్తున్నాయి. కూర్చున్న గదిలో ఏసి ఉన్నా ఏదో అసౌకర్యంగా ఉంది. ఈ ఏసి రూము ఎన్నింటినో మిస్ చేస్తోంది అనిపించింది. ఈ ఏసి చల్లదనంలో హాయి ఉండదు, సంతోషం ఉండదు. ఇది ఒక రకమైన ధృతరాష్ట్రుడి కౌగిలిలా ఉంటుంది. ఎప్పుడూ సహజత్వానికి దగ్గరగా వెళ్లనివ్వని కౌగిలి. నిజమైన మనుషుల దగ్గరకెళ్లనివ్వని కౌగిలి. గుండెల్నిండా లయబద్ధంగా ఊపిరి కూడా తియ్యనివ్వని కౌగిలి. కానీ ఈ భావన ఎప్పుడూ ప్రకాష్‌లో చూడలేదు. నలభై ఏళ్లకే సుగర్, హైబిపి వచ్చినా ఆయనకు ఆందోళనే ఉండదు. రొటీన్‌గా డాక్టర్ ఇచ్చిన మందులను మింగడం, ఆఫీసు పని గురించి ఆలోచించడం. మెడికల్ బిల్ క్లెయిమ్ చెయ్యడంలో మాత్రం ఎంతో శ్రద్ధ కనబరుస్తాడు. ఆయనకి స్నేహితులు అవసరం లేదు. పనే ఆయనకు స్నేహితుడు. మానసికంగా తామిద్దరు ఇప్పటివరకు ఏ రోజూ ఒక్కలా ఆలోచించలేదు. శరీరాలు కూడా చాలా సంవత్సరాలు బట్టి విశ్లేషించుకోవడం అలవాటుచేసుకున్నాయి. స్విచ్ వెయ్యగానే యంత్రం వెంటనే స్పందిస్తుంది. కానీ తామిద్దరి బంధం దేనికీ స్పందించని ఒక సూపర్ జడ పదార్థంలా తయారయ్యింది. కనీసం ఈ వ్యధంతా చెప్పుకోవడానికి ప్రాణ స్నేహితులు కూడా లేరు. పిల్లలకి చెప్పుకుందామంటే **(మిగతా 21వ పేజీలో)**

**(8వ పేజీ తరువాయి)**

వారికి ఇదంతా అర్థం కాని వయసు. తల్లిదండ్రులకు చెబుదామంటే వాళ్లు తాను ఎంతో సంతోషంగా ఉన్నానన్న అవాస్తవంలో ఉన్నారు. ఆ అవాస్తవాన్ని బద్దలుకొట్టి తల్లిదండ్రులు బాధపెట్టాలని తనకి లేదు.

ధృతరాష్ట్రుడి కౌగిలి లాంటి ఆ ఏసి రూములో మరి ఉండాలనిపించలేదు. టేబుల్ మీదున్న కాగితాలన్నింటినీ ఎక్కడివక్కడ వదిలేసి లిఫ్ట్‌లో గ్రౌండ్‌ఫ్లోర్‌కి చేరుకుని, కారు కూడా తీయకుండా నడవడం ప్రారంభించింది. రోజూ మార్నింగ్‌వాక్ చేసే పార్కుకి చేరుకుని ఓ సిమెంట్ బల్లమీద కూలబడింది. ఊపిరి భారంగా మారింది. మనసంతా దిగులు అమావాస్య చీకటిలా ఆవరించింది. విపరీతంగా చెమటలు పోస్తున్నాయి.

"ఏమిటమ్మా సుహాసిని ఒంటరిగా పార్క్‌కి వచ్చావు? అదీ ఇంత మధ్యాహ్నం వేళ? ఏమైందమ్మా?" అంటూ ఆప్యాయంగా పలకరించారు సత్యంగారు.

సత్యంగారిని చూడగానే సుహాసినికి మండుటెండలో వెన్నెల కురిసినట్లు అనిపించింది. మనసులో భారమంతా తగ్గిపోయింది. హాయిగా ఊపిరి తీయగలిగింది. అప్పటివరకు చెమటలు కక్కిన శరీరం వింజామరతో విసిరినట్లు చల్లబడింది.

"మీరేమిటి సార్ ఇక్కడ? ఈ సమయంలో?" అని ఆయన ప్రశ్నని ఆయనకే వేసింది.

"మా సీనియర్ సిటిజన్స్ మీటింగ్ జరుగుతోంటే వచ్చారమ్మా. నువ్వేంటమ్మా దిగులుగా కనిపిస్తున్నావు, ఏమైందమ్మా?" అడిగారు సత్యంగారు.

సుహాసినికి తన మనసులో ఉన్న మాట చెప్పుకోవడానికి ఇదే తరుణమనిపించింది. సత్యంగారితో తన మనసులో సంఘర్షిస్తున్న భావాలన్నింటిని చెప్పేసింది. ఆయన సుహాసిని మాటలు విన్న తరువాత పెద్దగా నిట్టూర్చారు.

"నీ మాటలు వింటోంటే మా పెద్ద కోడలు గుర్తువస్తోందమ్మా. మా అబ్బాయి కోడలు ఇద్దరూ డాక్టర్లే. అమెరికాలో ఫ్లోరిడా నగరంలో ఉంటారు. వాళ్ల ఇల్లు రెండెకరాల్లో మైసూర్ పాలెస్‌లా ఉంటుంది. వాళ్లిద్దరూ ప్రపంచంలో చూడని ప్రదేశం లేదు. వాళ్లు పనిచేసే హాస్పిటల్‌లో వాళ్లు లేకపోతే పేషెంట్స్ రారు. వాళ్లిద్దరిదీ ప్రేమ వివాహం. పెళ్ళిచేసుకున్న తరువాతే పెద్దవాళ్లకు చెప్పారు. కులాలు, అలవాట్లు, ఆచారాలు వేరైనా మా పెద్దవాళ్లం జంట ఈడు జోడుగా ఉందని సంతోషంగా ఆశీర్వదించాం. పెళ్ళి తరువాత వారి అనుబంధం డబ్బు సంపాదన మీద వ్యామోహంతో బీటలు వారింది. ఇప్పుడు వారిద్దరి వయసు సుమారుగా నలభై రెండు ఏళ్లు. ఇంకా పిల్లలు లేరు. ముందు కెరీర్ కోసం, డబ్బు సంపాదనకోసం వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు కావాలన్నా కుదరడం లేదు. వాళ్లు ఎంత పెద్ద డాక్టర్లైనా వాళ్ల ప్రయత్నాలు సఫలం కావడం లేదు. వాళ్లు పనిచేస్తున్న హాస్పిటల్‌లో ఎంతమంది ప్రముఖ డాక్టర్లు పరీక్ష చేసినా వాళ్లకి పిల్లలు ఎందుకు పుట్టడం లేదో ఎవరూ చెప్పలేకపోతున్నారు. దీంతో వారిద్దరి మధ్య శూన్యం చోటుచేసుకుంది. వాళ్లు సంపాదించిన డబ్బుతో ఏం చేసుకోవాలో వారికి అర్థం కాలేదు. అబ్బాయి ఆల్కహాలిక్‌గా, అమ్మాయి వర్క్ హాలిక్‌గా మారిపోయారు. మా దగ్గరికి రావడానికి వాళ్లకి ఇగో, వాళ్ళ దగ్గరకి వెళ్లడం నా భార్యకి ఇష్టం ఉండదు." మరోసారి పెద్దగా నిట్టూర్చారు సత్యంగారు.

కాసేపు వాళ్లిద్దరి మధ్య మౌనం రాజ్యమేలింది. సత్యంగారే మళ్లీ మాట్లాడుతూ "కనీసం నీకు పిల్లలైనా ఉన్నారమ్మా. వాళ్లకి దిశా నిర్దేశం చేస్తూ, వాళ్లూ మీలాగా కాకుండా చూసుకోవాలి. నువ్వు ఈ దిగులు నుండి బయటపడాలంటే నీ ఉరుకుల పరుగుల జీవితానికి విరామం ఇవ్వాలి. నీలోకి నువ్వు చూసుకోవాలి. నువ్వేమిటో తెలుసుకోవాలి.

❋ ❋ ❋

ప్రకాష్ జీవితంలోనే అతి పెద్ద షాక్‌లో ఉన్నాడు ఈరోజు. కారణం, నెలకి లక్ష రూపాయలు జీతమిచ్చే ఉద్యోగానికి తన భార్య తనకు మాట మాత్రంగానైనా చెప్పకుండా రాజీనామా చెయ్యడం. కనీసం కాసింతైనా ఈ విషయంపై సుహాసినిలో రిగ్రెట్స్ కనిపించకపోవడం ప్రకాష్‌కి అర్థంకావడంలేదు.

దానికితోడు తనకి చెప్పకుండా రెండువారాల కేరళ టూర్‌కి నలుగురికి టిక్కెట్స్ కూడా బుక్ చేసేసింది. టూర్‌కి తను రానంటే వెనక్కి తగ్గుతుందనుకున్నాడు. కానీ సింపుల్‌గా ఫోన్‌చేసి ఒక టికెట్ క్యాన్సిల్ చేసింది. పిల్లలు కూడా అమ్మతో కేరళ వెళ్తామని ఖరాఖండిగా చెప్పేసారు. దీంతో ప్రకాష్ రక్తపోటు మరింత పెరిగిపోయింది. సుహాసిని ఉద్యోగం మానేయడం వలన ఎంత నష్టమో లెక్కలు వేస్తున్నాడు. సుహాసినితో ఈ విషయం మీద ఘర్షణ పడదలచుకోవలేదు ప్రకాష్. సుహాసిని కేరళ వెళ్లి వచ్చిన తరువాత నెమ్మదిగా సమాధానపరచి మళ్లీ ఉద్యోగంలో చేరేలా చెయ్యాలని భావించసాగాడు. ఘర్షణ పడితే మొదటికే మోసం జరుగుతుందన్నది ప్రకాష్ భావన. కానీ ప్రకాష్‌కి ఇంకా తెలియదు, సుహాసిని ఓ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్‌లో చాలా తక్కువ జీతానికి చేరడానికి ఒప్పందం కుదుర్చుకుందని, ఆ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ మహిళల్లో ఆర్థిక సాధికారత సాధించగలిగేలా ప్రయత్నం చేస్తుందని, సుహాసిని కేరళ నుండి వచ్చిన తరువాత జాయిన్ అవుతుందని.

❋ ❋ ❋

సుహాసిని కేరళలోనే అతి పెద్దదైన అదిరేపల్లి జలపాతాన్ని కళ్లార్పకుండా చూస్తోంది. పిల్లలు కేరింతలు కొడుతూ నీళ్లలో జలకాలాడుతున్నారు. సుహాసిని మనసు దూదిపింజలా ఉంది. ప్రకృతి ఒడి అంటే తల్లి ఒడేనన్న సత్యంగారి మాటలు గుర్తొచ్చాయి. తల్లి తన బిడ్డల మనసు తెలుసుకుంటుంది. వాళ్లు బాధపడితే ఊరడిస్తుంది. వాళ్లు సంతోష పడ్తుంటే వాళ్ల సంతోషం శాశ్వతంగా ఉండిపోవాలని ఆశీర్వదిస్తుంది.

పెళ్లయిన పుష్కర కాలంలో సుహాసినికి ఎప్పుడూ ఇంత సంతోషం కలగలేదు. తనలోకి తొంగి చూసుకునే వ్యవధీ చిక్కలేదు. తనని తాను కొత్తగా ఆవిష్కరించుకునే ఈ సువర్ణావకాశాన్ని వదులుకోదలచుకోలేదు సుహాసిని. మరింక మళ్లీ ధృతరాష్ట్రుని కౌగిట్లోకి వెళ్లే ప్రశ్నే లేదని గట్టి నిర్ణయాన్ని తీసుకుంటూ అప్రయత్నంగానే పిడికిలి బిగించింది సుహాసిని. ❋

---

**(11వ పేజీ తరువాయి)**

బాధ పడేది తాను కాదు కనుక- ఎన్ని బాధలనైనా సంతోషంగా పడమని ప్రజలకు బోధించడం బాగానే ఉంది. కాని ప్రతిఘటనకు బాధ్యత యావత్తూ ప్రజలదేనని మహాత్ముడు తేల్చిపడేశాడేమిటి? వారినా ప్రతిఘటనకు పురికొల్పింది ఆయనేకదా? ఇష్టం లేకపోతే ఊరొదిలిపోవచ్చని సలహా ఇచ్చింది ఆయనకాదా?

ఔను. ఆయనే. ఆ సంగతి రెండేళ్ల తరవాత (24.4.1924న) '**యంగ్ ఇండియా**' పత్రికలోనే రాసిన ఇంకో వ్యాసంలో గాంధీజీయే ఇలా ధ్రువీకరించారు:

"Let me quote one case in which I had the honour of advising. I refer to the case of Chirala Perala. The citizens" claim was they were a united body and prepared to suffer... I said that I could not advise the congress or the public to give pecuniary support. I could not advise the congress even to encourage them by passing resolutions. If they won, the Congress could claim credit for the success of the means adopted by it. If they failed the congress will share no discredit. The people understood and accepted the advice.

[**Ibid,** Vol.27, # 269, P.286]

*(నాకు సలహా ఇచ్చిన గౌరవం దక్కిన ఒక ఉదంతాన్ని ఉదాహరిస్తాను. నేను చీరాల-పేరాలను ప్రస్తావిస్తున్నాను. అక్కడి పౌరులు చెప్పుకున్నదేమంటే తామంతా ఐక్యంగా ఉన్నామనీ, బాధలకు సిద్ధమయ్యామనీనూ!... మీకు ఆర్థికంగా తోడ్పడమని కాంగ్రెసుకు గాని, ప్రజలకు గాని చెప్పలేనని నేనన్నాను. వారిని ప్రోత్సహిస్తూ తీర్మానాలు చెయ్యమని కూడా కాంగ్రెసుకు చెప్పలేననీ అన్నాను. వారు కనుక గెలిస్తే, ఆ విజయానికి కాంగ్రెసు కీర్తి పొందుతుంది; విఫలమైతే మాత్రం ఆ అపకీర్తిని కాంగ్రెసు పంచుకోదు- అని చెప్పాను. ప్రజలు అర్థంచేసుకుని నా సలహాను స్వీకరించారు.)*

ఈ మాటల్లోని మెలికను, మహాత్ముడి పలాయన మనస్తత్వాన్ని అర్థంచేసుకోలేని వెర్రి జనం ఆయనమీద ఎనలేని భక్తితో, ఆయన ఆశీర్వాదం తమకుందన్న భరోసాతో నిప్పుల్లోకి దూకి ఒళ్లు కాల్చుకున్నారు. పదకొండు నెలలు ధీరోదాత్తంగా పోరాడినా ఎవరూ ఆదుకోక, ఎటునుంచీ సహాయం అందక, దారుణ దమనకాండను ఎదుర్కొని ఎదుర్కొని శక్తులుడిగి, నిస్పృహ చెంది చివరికి సామాన్లు సర్దుకుని పాత ఊరికే మళ్లీ తరలి వెళ్లారు. ప్రభుత్వ నిరంకుశ పీడనకు నిస్సహాయ దుస్థితిలో విధిలేక తలవంచారు.

అదే తప్పంటారు ఆంధ్రకేసరి **ప్రకాశం పంతులు**గారు:

*"సంఘర్షణ ఇల్లా ఒకటి రెండు సంవత్సరాలపాటు సాగిన తర్వాత పాలకుల పట్టుదలకే ప్రజలు తల ఒగ్గవలసి వచ్చింది. ఇది అనుశ్రుతంగా వస్తూ వున్న హైందవ దుర్బలతా పరిణామం. ఇంకా కొంతకాలం యీ పోరాటం ప్రజలు సాగించగలిగి ఉంటే, ప్రభుత్వం వారు కాళ్ళ బేరానికి దిగకుండా ఉండగలిగేవారు కారు. ప్రజలలో రవ్వంత ఆత్మశక్తి లోపించిన కారణంగా విజయం సాధించలేకపోయారు."*

**(*నా జీవిత యాత్ర*, టంగుటూరి ప్రకాశం,** పేజి 190**)**

ప్రజలకు ఆత్మశక్తి లోపించటానికి తమ బాధ్యత ఎంతన్నది ప్రకాశంగారు ఆలోచించినట్టు లేదు. ఒకటి రెండేళ్లపాటు సాగించిన పోరాటాన్ని విధి లేక విరమించి, పాలకుల పట్టుదలకు ప్రజలు తల ఒగ్గవలసి వచ్చింది 'ఆంధ్రకేసరి'గారన్నట్టు హైందవ దుర్బలత వల్లకాదు. ఆపత్కాలంలో ప్రజల వెన్నంటి నిలిచి ముందుకు నడిపించలేని ఆంధ్ర కాంగ్రెసు నాయకుల దౌర్బల్యంవల్ల! దానికి మించి- వారు నమ్ముకున్న మహానాయకుడి మహా రాజకీయ దౌర్బల్యంవల్ల! ★